తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
03 జూన్ 2026



# అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం**

**స్వయం సహాయక సంఘాలకు**

**రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ**

**మంత్రి దామోదర రాజనర్సింహ**



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 2(జనంసాక్షి) :** అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఐబీ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్ జిల్లా అన్నిరంగాల్లో అగ్రగామి

**ఘనంగా నిర్వహించిన 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**అభివృద్ధిలో ప్రపంచానికి పోటీపడుతున్న తెలంగాణ : జి. చిన్నారెడ్డి**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 2(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పూలమొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన తదితర రంగాల్లో విశేష పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. తెలంగాణ జానపద కళారూపాలు, సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు సభికుల ప్రశంసలు అందుకున్నాయి. తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ సాంప్రదాయ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇతర పాఠశాలల విద్యార్థులు తెలంగాణ ఉద్యమ గాథలు, జానపద అంశాలపై చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అభినందించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ముఖ్య అతిథి, ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళపై లైంగిక దాడి

**చోరీ కేసును ఛేదించిన వనపర్తి పోలీసులు**

**నిందితుడు అరెస్ట్..**

**బంగారం, నగదు, 14 మొబైల్స్, ద్విచక్ర వాహనం స్వాధీనం**

**విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ సునీత రెడ్డి**



వార్త 10లో..



## సమ్మర్ క్యాంప్ విజయవంతం చేసిన
# ఖేడ్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు అవార్డు




**నాగల్గిద్ద జూన్02 (జనంసాక్షి):** వేసవి శిబిరంలో విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ యోగ, క్రీడలు, చిత్రలేఖనం, సంగీతం సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేసిన జడ్పిహెచ్ఎస్ నారాయణ ఖేడ్ పాఠశాలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్ సంగారెడ్డిలో శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ, ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమం, సైన్స్ & టెక్నాలజీ, శ్రీ ప్రతీక్ జైన్ జిల్లా కలెక్టర్, శ్రీ పరితోష్ పంకజ్ ఎస్పి కరకములచే జడ్.పి.హెచ్.ఎస్ నారాయణ ఖేడ్ జిహెచ్ఎమ్ మన్మధ కిషోర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్యులకు అవార్డు అందజేశారు. ఈ వేసవి సెలవులలో విద్యార్థులలోని సృజనాత్మకను పెంపొందిస్తూ బాధ్యతాయుతమైన పర్యావరణ పరిరక్షణయే లక్ష్యంగా వేసవి శిబిరంలో సందర్భంగా పర్యావరణ గీతాలు, పర్యావరణ స్కిట్‌లు, పర్యావరణ ఆటలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ అవగాహన కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రోత్సహించినందుకు ఈ గుర్తింపు పొందిన జడ్పిహెచ్ఎస్ ఖేడ్ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉపాధ్యాయుల కృషిని ఉత్సహా పరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఈవో శంకర్ ,డీసీఈబీ సెక్రటరీ లింభాజీ, డిఎస్ఓ సిద్దరెడ్డి, ఎన్జీసి కోఆర్డినేటార్ మాధవరెడ్డి, ఉపాధ్యాయులు చంద్రశేఖర ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల పోరాటం, ఆత్మత్యాగల ఫలితంగా సాధించుకున్నదే..

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**
**- పోలీస్ జిల్లా కార్యాలయంలో జెండావిష్కరణ**




**సంగారెడ్డి టౌన్ జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకతూ 13 వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలు ఏర్పడి, యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగయ్యాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా భాద్యత అని ప్రతి ఒక్క పోలీసు అధికారి, యువత భావించాలన్నారు. ఎందరో అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, రాష్ట్ర అభివృద్ధి, మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పి సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డిఎస్పి నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐ.టి.సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్.ఐ.లు సురేష్, డానియెల్, శ్రీనివాస్ రావ్, డి.పి.ఓ సూపర్డెంట్ మోహనప్ప, అశోక్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం
# సోనియాగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు

**- టీజిఐఐసి చైర్ పర్సన్, నిర్మలా జగ్గారెడ్డి**
**- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**



**సంగారెడ్డి టౌన్ జూన్ 02(జనంసాక్షి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి కార్యాలయం ఆవరణలో మంగళవారం టీజీఐఐసీ చైర్‌పర్సన్, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి జాతీయ జెండాకు ఆవిష్కరించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శితో పాజి అనంత్ కిషన్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జార్జ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్‌లు రమేష్, వంశీ, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## చిలప్ చేడ్ నూతన తహశీల్దార్‌గా శివప్రసాద్....



**చిలప్ చేడ్,01జూన్ (జనంసాక్షి):** చిలప్ చేడ్ నూతన తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన శివప్రసాద్ వీరు చేగుంట మండల తాసిల్దార్‌గా విధులు నిర్వహించిన్నారు.చిలప్ చెడ్ కు బదిలీపై రాగా,ఇంతకు ముందు ఇక్కడ తహశీల్దార్ విధులు నిర్వహించిన సహదేవ్ నర్సాపూర్ ఆర్డిఓ ఆఫీస్‌కు డిఏఓగా బదిలీ పై వెళ్ళారు. చిలప్ చేడ్ తాసిల్దార్‌గా బాధితులు స్వీకరించిన శివప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలు వారి సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. అలాగే చిలప్‌చేడ్ మండలంకు నూతన ఆర్ఐలుగా శ్రీహరి, విజయలక్ష్మీ బాధ్య తలు స్వీకరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బెజ్జంకి, జూన్02, (జనంసాక్షి):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య,టెంపుల్ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్,బైర సంతోష్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకటి రాములు,వివిధ గ్రామాల సర్పంచులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వార్డు సభ్యులు,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ
# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సదాశివపేట, జూన్ 02 (జనంసాక్షి):** ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. సదాశివపేట మండల వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధి మెలిగిరి పేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షాబుద్దీన్ జాతీయ పథకాన్ని ఎగరవేసి, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అదేవిధంగా మండల పరిధి ఇశ్రితాబాద్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేసి, అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమరుల
# త్యాగ ఫలితమే తెలంగాణ ఆవిర్భావం

**- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం**



**న్యాల్‌కల్, జూన్ 02, (జనంసాక్షి):** వందలాది అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమ కారులు, కళాకారులు, అధికార, విపక్ష పార్టీల పోరాటాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, తెలంగాణ వాదులు గుర్తు చేస్తూ.. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ సంస్థల కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభువులు, మండల ప్రత్యేకాధికారి యాదయ్య, ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, ఎస్సై సుజిత్, షాగుప్త ఇర్ఫత్, ఏఓ అభినాష్ వర్మ, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, సత్యనారాయణ, నాగిశెట్టి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## అమరుల
# త్యాగ ఫలితమే తెలంగాణ ఆవిర్భావం

**- ఘనంగా ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం**



**న్యాల్‌కల్, జూన్ 02, (జనంసాక్షి):** వందలాది అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం సిద్ధించిందని, తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమ కారులు, కళాకారులు, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ పోరాట ఫలితం, యువకులు, విద్యార్థుల పోరాటాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని మండలంలోని గుంజేటి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు దేశెట్టి పాటిల్ అన్నారు. మంగళవారం పార్టీ శ్రేణులు, తదితరులతో కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జీవన్, వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు ప్రభాకర్, నర్సింలు, తుల్జారాం, శ్రీనివాస్, సుధాకర్, శేఖర్, విష్ణు, జర్నప్ప, అల్లావుద్దీన్, శివప్ప, కల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ
# దినోత్సవాన్ని నిర్వహించిన బీఆర్ఎస్

**బెజ్జంకి, జూన్02, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం పాకాల మహిపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొల్లం శ్రీధర్ (పెద్దన్న),సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,శ్రీనివాస్ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య, వంగల నరేష్, శేఖర్ బాబు, బెజ్జంకి ఉప సర్పంచ్ దుమాల మహేష్, మహేందర్ రెడ్డి, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు దిట్టిబోయిన నర్సయ్య, ఐలయ్య, తిప్పారపు మహేష్, అడుకానీ వెంకటేష్, సుదర్శన్, పోట్లపెల్లి శివ, మహేష్, మొగిలి తిరుపతి, స్వామి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**కొల్చారం, జూన్2, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కొల్చారం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ మహినుద్దీన్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దేవన్న గారి శేఖర్, రంగంపేటలో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, సహకార సంఘం వద్ద ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అరిగే స్వర్ణలత విజయ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేపల విక్రయానికి ప్రత్యేక ఏర్పాట్లు

**- మున్సిపల్ కమిషనర్ సాయికుమార్**



**నర్సాపూర్ జూన్ 2 (జనంసాక్షి):** మృగశిర కార్తె సందర్భంగా చేపల సంతను స్థానిక చిల్డ్రన్ పార్క్ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని చేపల వ్యాపారులు వాణిజ్య దుకాణదారులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ కు వినతి పత్రం అందజేశారు. వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ప్రజల రద్దీదృష్ట ట్రాఫిక్ నియంత్రణ పారిశుద్ధ్యం త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు

## అవతరణ దినోత్సవ వేడుకలలో గీతా స్కూల్ విద్యార్థుల నృత్య ప్రతిభ



**తూప్రాన్, మే 2 (జనంసాక్షి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఈ రోజు ఉదయం జరిగిన వేడుకల్లో గీతా స్కూల్ విద్యార్థులు చక్కటి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. తెలంగాణ వీరులను వారి త్యాగాలను స్మరించుకుంటూ సాగే ఈ గీతం అందరిని అలరించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చిన్నారులను ప్రశంసిస్తూ మెమెంటో అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పి. రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు భరత్, డాక్టర్ మౌనిక, రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్తా, ప్రిన్సిపాల్ అరుణ, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నర్సాపూర్, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ సాయి కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, కౌన్సిలర్లు సుధీర్ గౌడ్, ఇల్యాస్ ఖాన్, ధావూద్, అంజనేయులు గౌడ్, రవి, బిక్షపతి, మొయిజ్, షేక్ హుస్సేన్, రాజు, చింతకుంట శ్రీకాంత్, నిరంజన్, నాయకులు జగదీష్, రషీద్, సాయికుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుర్తివాడలో ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**- ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్**



**పాపన్నపేట, జూన్ 2 (జనంసాక్షి):** అనుమతి లేని ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కుర్తివాడ గ్రామ శివారులో మంజీరా నది నుంచి సోమవారం అర్ధరాత్రి సమయంలో ఇసుక లోడ్ తో ఉన్న రెండు ట్రాక్టర్లు, ఇసుక తరలించేందుకు సిద్ధంగా ఉన్న మరో తొమ్మిది ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు. ట్రాక్టర్లను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.

## న్యాల్ కల్ మండల ప్రత్యేకాధికారిగా యాదయ్య



**న్యాల్‌కల్, జూన్02, (జనంసాక్షి):** న్యాల్‌కల్ మండల ప్రత్యేకాదికారిగా యాదయ్య నియమితులయ్యారు. జిల్లా కార్మికాధికారిగా విధులు నిర్వహిస్తున్న యాదయ్యను తాజాగా మండల ప్రత్యేకాధికారిగా నియమించారు. ఇదివరకు మండల ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహించిన రవీందర్ రెడ్డి హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. నిజామాబాద్ జిల్లా కార్మికాధికారిగా విధులు నిర్వహిస్తున్న యాదయ్య తాజాగా సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం న్యాల్ కల్ మండల ప్రత్యేకాధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా, అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు యాదయ్య తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓషా గుప్త ఇర్ఫత్, సిబ్బంది పాల్గొన్నారు.

## కేతి బచావో అభియాన్‌తో రైతులకు అవగాహన

**- పేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ**



**పెద్ద శంకరంపేట, జూన్2 (జనంసాక్షి):** పెద్ద శంకరపేట మండలంలో వ్యవసాయ శాఖ ద్వారా కేతి బచావో అభియాన్ కింద లికోళ్లపల్లి, శంకరంపేటలి గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది దీనిద్వారా రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా రైతులు పంటమార్పిడి తప్పకుండా చేసుకోవాలని దీనివలన భూసారం అనేది ఎప్పటికప్పుడు నిక్షిప్తమై పంటల దిగుబడి అధికంగా ఉంటుంది. సమతుల్య ఎరువుల యజమాన్యం వలన భూమి చౌడుబారకుండా మొక్కల ఎదుగుదలకు ఉపయోగపడుతుంది పామాయిల్ పంట ద్వారా రైతులు అధిక లాభాలు ప్రతినెల పొందవచ్చని క్లుప్తంగా వివరించారు.ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకొని భూమి లోపల పోషక వివరాలు మరియు ఇతర లవణాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని మొక్కకు ఏమేమి ఎరువులు వేయాలో ఏవి తక్కువ ఎక్కువ వేయాలో తెలుసుకొని పంట ఆరోగ్యకరమైన దిగుబడి పొందవచ్చు పచ్చి రొట్ట ఎరువుల ఉపయోగాలు మరియు అందుబాటులో ఉన్న జీలుగా జనుముల వివరాలు వివరించారు.ఈ కార్యక్రమంలో కోళ్లపల్లి సెక్రటరీ ఉపసర్పంచ్ రైతులు అదేవిధంగా ప్రజా శంకరంపేట సెక్రెటరీ ఏఈవోలు వినీత్ అఖిల్ సుభాష్,మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శివ్వంపేట, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంబరాలు శివ్వంపేట మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఎంఈఓ బుచ్చా నాయక్, గ్రంధాలయాదికారి, ఫ్యాక్స్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, డాక్టర్ సాయిసౌమ్య, ఎస్ఐ మధుకర్ రెడ్డి, ఏవో లావణ్య, ఎపిఎం పెంటాగౌడ్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. అన్నీ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు సైతం జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నిరంజన్, అనిత, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, సొసైటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హత్నూర, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్ర పటాలకు పూల మాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు.జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన మలిదశ ఉద్యమ పోరులో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో తెలంగాణ వ్యాప్తంగా ఊరూరా, వాడవాడలా ఉద్యమ సెగలు ఉవ్వెత్తున ఎగిసాయని వారు గుర్తు చేశారు.గల్లీ నుండి ఢిల్లీ దాకా తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రతిధ్వనించిందని వారు చెప్పారు. తెలంగాణ ఉద్యమ పోరాట ఘట్టం పంచంలోనే అతిపెద్ద ప్రజా ఉద్యమంగా నిలిచిందని వారన్నారు. కార్యక్రమంలో సర్పంచి కొటంల వెంకటేశం,పంచాయతీ కార్యదర్శి రాంచంద్రయ్య,వార్డు సభ్యులు అనిత,నగేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొలకెత్తిన వరి ధాన్యానికి నిప్పు

**- కల్లాల్లో మూలుగుతున్న వరి ధాన్యం కుప్పలు**
**- పంటనమ్మేందుకు రైతుల పడిగాపులు, పడరాని పాట్లు**



**హత్నూర, జూన్ 2 (జనంసాక్షి):** ఆరుగాలం శ్రమించి పంటను పండించే మట్టి మనిషికి పుట్టెడు కష్టాలు,అతివృష్టి,అనావృష్టి.,అకాల వర్షాలు, చీడపీడలు ఇలా ఒకదాని వెంట మరొకటి రైతులపై దాడి చేస్తూనే ఉంటాయి.ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండించే మట్టి మనుషుల కళ్ళల్లో కన్నీటి సుడులు తిరుగుతున్నాయి.దుక్కిదున్ని నారుబోసి కంటికి రెప్పలా కాపాడుకున్న పంటకు ఆధరణ లభించక దిక్కులు చూస్తున్నారు.చేతికొచ్చిన పంట తమ కళ్ళముందే వర్షం దాటికి తడిసి ముద్దవుతుంటే బరువెక్కిన హృదయంతో ఊపిరి బిగవట్టుకుంటున్నారు.పండించిన పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతన్నకు అడియాసలే మిగులుతున్నాయి.కురిసిన అకాల వర్షాలకు తడిసి మొలకెత్తిన వరి ధాన్యం తన నిస్సహాయతను వ్యక్త పరుస్తూ రైతన్న వైపు దీనంగా చూస్తుంటే రైతు గుండె గుభేలుమంటుంది. కష్టాలన్నీ కర్షకుల చుట్టే కాచుకుని ఉంటాయి అనడానికి ఈ దృశ్యం అద్దం పడుతుంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసి ముద్దయి మొలకెత్తిన వరి ధాన్యానికి నిప్పు పెట్టి కాల్చి వేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో మంగళవారం జరిగింది.గ్రామానికి చెందిన కొందరు రైతులు వారు పండించిన పంట వర్షం దాటికి తడిసి మొలకెత్తడంతో దానికి నిప్పు పెట్టి కాల్చి వేశారు. పండించిన పంట ఓ వైపు వర్షానికి తడిసి మొలకెత్తగా, మరో వైపు మిగిలిన ధాన్యం కుప్పలు కొనుగోలు లేక కళ్ళాల్లో మూలుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూలీల కొరత,లారీలు కొరత అంటూ వరి ధాన్యం కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఫలితంగా నానా అగచాట్లు పడుతున్నామని రైతులు వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని వారు కోరారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**- పోలీసు సేవలతో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలి**

**- ప్రజల భద్రతకు అంకితభావంతో పనిచేయాలి**



**మెదక్ జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక బాధ్యత నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. చట్టాల అమలుతో పాటు ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడం ద్వారా సమాజంలో శాంతి, భద్రతలను బలోపేతం చేయవచ్చని చెప్పారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి, శాంతి, సుభిక్షత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్రబోస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**మెదక్ జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, విద్యార్థులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాల సమష్టి పోరాట ఫలితంగానే ఆవిర్భవించిందని,కేసీఆర్ దూరదృష్టి, సుపరిపాలనతో తొలి పదేళ్ల తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు,పార్టీ శ్రేణులతో కలిసి పద్మ దేవేందర్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ సార్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత మాజీ సీఎం కెసిఆర్ గారి ఆదేశాల మేరకు నాయకులతో కలిసి ఈ విపత్కర పరిస్థితుల్లో తెలంగాణ అస్తిత్వ రక్షణే నా ప్రథమ కర్తవంగా భావిస్తూ మరో ప్రజా పోరాటానికి పునరంకితం చేసుకుంటామని కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యతిరేకుల కుట్రలను చేదిద్దాం-మన తెలంగాణను రక్షించుకుందాం అనే నిదానంతో నిరంతరం ఉద్యమిస్తామని మనసా,వాచా,కర్మణా ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం మాట్లాడుతూ..14 ఏళ్ల అలుపెరగని ఉద్యమం, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాల సమష్టి పోరాట ఫలితంగానే ఆరు దశాబ్దాల కల సాకారమైందని గుర్తు చేశారు.

తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారాయని తెలిపారు. దేశంలో అతి పిన్న వయస్సున్న రాష్ట్రంగా తెలంగాణ అనేక రంగాల్లో విశేష పురోగతి సాధించిందని, ఇందుకు కేసీఆర్ సుపరిపాలనే కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి,జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావు మున్సిపల్ కౌన్సిలర్ లు బట్టి ఉదయ్ కుమార్, దీపక్ కుమార్, గంగామణి,కో కన్వీనర్ లు కిష్ట గౌడ్,లింగా రెడ్డి,మెదక్ హవెలిఘనపూర్ మండల అధ్యక్షులు అంజ గౌడ్, సిచ్. శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు మెదక్ పట్టణం,మెదక్ హవెలిఘనపూర్ మండల నాయకులు,మాజీ సర్పంచ్ లు, ఎంపిటీసీ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పై సోషల్ మీడియాలో అపోహలు సృష్టించవద్దు

**- 100% ఆర్గానిక్ నేచర్ కలిగిన ఉత్పత్తి జరుగుతుంది**

**- ఇలాంటి కెమికల్స్ వాడకం లేదు, ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు**

**- ఖమ్మం జిల్లాలో 30 సంవత్సరాలుగా విజయవంతంగా ఫ్యాక్టరీ నడుస్తుంది**

**- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి**



**నంగునూరు,జూన్ 2 (జనంసాక్షి):** మండల పరిధిలోని నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీపై సోషల్ మీడియాలో అపోహలు సృష్టించవద్దని ఆల్ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి కోరారు. మంగళవారం రోజు ఫ్యాక్టరీ ఆవరణలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 సంవత్సరాలుగా ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో మూడు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు విజయవంతంగా నడుస్తా ఉన్నాయి. అక్కడ ఫ్యాక్టరీలు గ్రామాలను ఆనుకొని ఉన్నాయి. ఏలాంటి ఆరోగ్య సమస్యలు రావు. నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అధునాతనమైన టెక్నాలజీతో నిర్మించడం జరిగింది. ఫ్యాక్టరీలో 100% ఆర్గానిక్ నేచర్ కలిగిన వ్యవసాయ ఉత్పత్తి ఉత్పత్తితో, కావడంతో కొంతసేపు నిల్వ ఉండడం వల్ల సహజంగా బ్యాక్టీరియా చర్యలు ప్రారంభమై కొంత ప్రత్యేకమైన వాసన గాలిలో వ్యాపించే అవకాశం ఉంటుంది. కానీ ఈ వాసన పూర్తిగా సహజసిద్ధమైన ఫ్రూట్ నుండి ఉత్పన్నమయ్యే ఆర్గానిక్ నేచర్ కలిగిన వాసన మాత్రమే. ఇది ఏ లాంటి హానికరమైన గ్యాస్ లేదా, రసాయనాల వల్ల ఏర్పడేది కాదు. ఈ ప్రాసెస్ ప్రక్రియలో ఇలాంటి హానికరమైన కెమికల్స్ ఉపయోగించబడవు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఎల్లవేళలా పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణ ప్రమాణాలు, ప్రభుత్వం నిబంధన కట్టుబడి పని చేస్తూ ప్రజల ఆరోగ్యం, పర్యవరణ భద్రతకు ప్రాధాన్యమిస్తుందని అన్నారు. కావున సమీప గ్రామాల ప్రజలందరూ కూడా సోషల్ మీడయాలో వచ్చిన అపోహలు నమ్మవద్దని , ఇలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఫ్యాక్టరీ ఇంచార్జ్ ప్రాణేశ్ గౌడ్, ఆల్ఫామ్ ఇంజనీర్ గోపాలకృష్ణ , ఫ్యాక్టరీ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుఅంటూకొని వరి ధాన్యం దగ్ధం





**వెల్దుర్తి, జూన్ 2 జనంసాక్షి):** వెల్దుర్తి మండలం దామరంచ గ్రామంలో వరి ధాన్యానికి నిప్పు అంటుకుని 40 కింటాల ధాన్యం దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన నాచారం లక్ష్మయ్య తనకు పండిన 40 కింటల్లా ధాన్యాన్ని గ్రామ సమీపంలోని కొనుగోలు కేంద్రం పక్కన రోడ్డుపై ఆరబెట్టారు.

రోడ్డు పక్కనే అడవి ప్రాంతం ఉండడంతో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో గాలికి మంటలు వ్యాపించి ఆరబెట్టిన ధాన్యానికి నిప్పు అంటుకుంది గమనించిన రైతులు మంటలను అదుపుతొచ్చే ప్రయత్నం చేసినప్పటికీ తీవ్రమైన గాలికిమంటలు వేగంగా వ్యాపించడంతో రైతులకు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో దాన్యం కాలిపోయింది దీంతో తనకు లక్ష రూపాయలు వరకు నష్టం వాటిలిందని రైతు లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# బెల్ట్ షాపులపై స్పందించని ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు

**మెదక్ జూన్ 2 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలో పాటు మెదక్ మండలం హవేలీ ఘనపూర్ మండలం గ్రామాలలో జోరుగా నడుస్తున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సిఐ నాగేశ్వరావు ను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదు బెల్ట్ షాపులు అమ్ముతున్న గ్రామాల్లోని ప్రజలు యువత చెడి పోతున్నారని వాళ్ల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై సీఐని వివరణ కోరగా ఏమన్నా చేసుకోండి వార్త రాసుకుంటే రాసుకో అని ఒక జర్నలిస్ట్‌తో మాట్లాడిన ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావును వెంటనే సస్పెండ్ చేయాలని రెండు మండలాల గ్రామాప్రజలు కోరుతున్నారు. సీఐ నాగేశ్వరరావు మెదక్లో చాలా సంవత్సరాలుగా పోస్టింగ్ చేస్తున్నారు ఇతని ఇకనుంచి వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని ముడుపుల అలవాటుపడ్డ ఎస్పై మాన్సింగ్ సిఐపై చర్య తీసుకోవాలని లేదా అతని వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని ప్రజలు కోరుతున్నారు సీఐ నాగేశ్వర రావు ఒక జర్నలిస్టుకు సరైన సమాధానం చెప్పలేని సిఐపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# మెదక్ బిజెపి పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్**



**మెదక్, జూన్ 2 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ మెదక్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని ఎగరవేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుల వారు మాట్లాడుతూ ఆనాడు పార్లమెంట్ లో సుష్మా స్వరాజ్ గారు గొంతు ఎత్తి మాట్లాడడం వల్లే ఈరోజు తెలంగాణ మనకి రావడం జరిగింది. సుష్మా స్వరాజ్ గారిలాంటి మహానీయురాలిని స్మరించుకోవడం చాలా సంతోషకరమైన విషయం కావున అందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ కౌన్సిలర్లు ఇప్ప అఖిల భారత్ పబ్బ రాజమని లక్మన్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి జిల్లా నాయకులు లోకేష్ మధు వేణు బిక్షపతి శివ నర్సాపూర్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షులు రాణి బీజేవైఎం శ్యామ్ బీజేపీ నాయకులు ప్యాట నగేష్ పాల్గొనడం జరిగింది.

# హావేలీ గన్ పూర్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్ జండా ఆవిష్కరణ



**మెదక్, జూన్ 2 (జనంసాక్షి):**

మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు వదలపర్తి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీపాల్, వెంకట్, మండల కార్యదర్శి సురేందర్ గౌడ్, మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు సత్యం, మండల మహిళా మోర్చా అధ్యక్షులు విజయ, బీజేవైఎం నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మండల సోషల్ మీడియా కన్వీ నర్ నవీన్, మరియు ఇతర బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ సాధన నుంచి అభివృద్ధి వరకు కేసీఆర్ పాత్ర మరువలేనిది

**- అమరుల స్థూపం వద్ద నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**



**చిన్నశంకరంపేట, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటం ఉన్నాయని, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కముఖ్య నాయకులు, పలు గ్రామాల సర్పంచ్ లు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో త్యాగాల ఫలితమే తెలంగాణ సాధించుకున్నాం..

**- నారాయణఖేడ్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...**

**- జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్...**

**- ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి..**



**నారాయణఖేడ్, జూన్ 02 (జనంసాక్షి):**
ఎన్నో త్యాగాలు ఉద్యమాల పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు.
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, నారాయణఖేడ్ పట్టణంలో వేడుకల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు.
ఎమ్మెల్యే ఆర్డిఓ, మున్సిపల్ ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, యువత ఉపాధి, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. నారాయణఖేడ్ కు పెద్ద చరిత్ర ఉంది. గతంలో కూడా వేరే జిల్లాలో ఉన్నప్పటి కూడా మనము పోరాటం చేయడం జరిగిందన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా నైజాం ప్రభుత్వం ఉన్నదని అన్నారు.
అప్పుడు కూడా పోరాటం చేసిన ఘనత ఉన్నది నారాయణఖేడ్ ప్రజలదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ఉండేదని సకల జనుల సమ్మె చేసి తెలంగాణను సాధించుకున్నామన్నారు. సకలజనుల సమ్మెలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు. త్యాగాల పడుతున్న తెలంగాణ సాధించుకున్నామ అన్నారు.
ప్రజలు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరు

# మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 02(జనంసాక్షి):**
ఎందరో అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను పోలీసు సిబ్బందితో కలిసి ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకతూ 13 వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. ఎందరో అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, రాష్ట్ర అభివృద్ధి, మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, పొక్సో అత్యాచార కేసుల గురించి జిల్లా ప్రజలను కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పి సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డిఎస్పి నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐ. టి. సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్.ఐ.లు సురేష్, డానియెల్, శ్రీనివాస్ రావ్, డి.పి.ఓ సూపర్డెంట్ మోహనప్ప, అశోక్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







## సంబురంగా స్వరాష్ట్ర వేడుక..



**పాపన్నపేట, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ స్వరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక పాపన్నపేట మండల వ్యాప్తంగా సంబురంగా జరిగింది. మంగళవారం పాపన్నపేట, నామపూర్, కొత్తపల్లి, సీతానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు పావని నరేందర్ గౌడ్,గనజీగారి బేతమ్మ దశరథ్,కుమ్మరి పద్మ జగన్,పాపగారి రాణమ్మ రమేష్,మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ప్రతాప రెడ్డి,మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో విష్ణువర్ధన్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో శ్రీనివాస రాజు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహశీల్దార్ సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,భారాస పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ జాతీయ పతికావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శులు ఇసాక్,స్నేహ,వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గునిశెట్టి మల్లేశం,ఉపసర్పంచులు సద్దాంహుస్సేన్, బాల రాజ్, వాంకిడి రాము,పత్రి సాయిలు, వివిధ పార్టీ నాయకులు.. గడీల శ్రీనివాస్ రెడ్డి, పొతేదార్ మల్లన్న, ఆకుల శ్రీనివాస్,టప్ప రాములు,వడ్ల కుబేరుడు,లింగారెడ్డి,ఉప్పరి వెంకటేశం,గౌస్,దోసని సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# భీమనపల్లి శంకర్ విగ్రహాన్ని మినీ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి

**- కౌన్సిలర్ పులిమామిడి మమత**

**సదాశివపేట జూన్ 2(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సదాశివ పేట పట్టణంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరైన ఆమె తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పట్టణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న అమరవీరుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన భీమనపల్లి శంకర్ సేవలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.
1969 జనవరి 13న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి ఏర్పాటై ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమం ప్రారంభమైందని తెలిపారు. అనంతరం జనవరి 24న సదాశివపేటలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపగా 14 మంది గాయపడ్డారని గుర్తుచేశారు. ఆ ఘటనలో తీవ్రంగా గాయపడిన 17 ఏళ్ల విద్యార్థి భీమనపల్లి శంకర్, సారా కృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని చెప్పారు.
తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన భీమనపల్లి శంకర్, సారా కృష్ణ కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే భీమనపల్లి శంకర్ విగ్రహాన్ని సదాశివపేట మినీ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసి ఆయన త్యాగాలను భావితరాలకు చాటిచెప్పేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించిన మమత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**కోహిర్ జూన్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోహిర్ మండల, నియోజకవర్గంలో,సజ్జపూర్ లో ఘనంగా జరిగాయి. రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మరియు,పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్కరి గారి, మైపాల్ రెడ్డి, కొత్త కాపు శ్రీకాంత్ రెడ్డి,కెరెల్లి, వెంకట్ రెడ్డి, యం, సుధాకర్, ఖాదర్, యం, సంపత్ కుమార్, రవి, జైపాల్, సైదు బీచ్చయ్య, పైడి గుమ్మల దేవయ్య, బ్యాగరి రాములు, శ్రీకాంత్,బడం పేట రాజేందర్, “జై తెలంగాణ” నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది.

# కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ.. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

- కాంగ్రెస్ హామీలు గాలికొదిలింది
- తెలంగాణ కోసం 14 ఏళ్ల పోరాటం..
- కేసీఆర్ త్యాగాల ఫలితమే రాష్ట్రం.




**మెదక్, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ అస్తిత్వంపై కుట్రలు జరుగుతున్నాయి. కేసీఆర్ తెచ్చిన తెలంగాణలోనే రేవంత్ సీఎం అయ్యారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల కోసమే బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది. మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితంగానే ఆవిర్భవించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, రైతులు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బట్టి. జగపతి పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం 14 సంవత్సరాల పాటు నిరంతర ఉద్యమం సాగించిన కేసీఆర్ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వంపై కుట్రలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2001లో డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి గులాబీ జెండా చేతపట్టి సిద్దిపేట నుంచి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన కే. చంద్రశేఖర్ రావు 14 సంవత్సరాల పాటు నిరంతర పోరాటం సాగించి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. 2009లో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమంలో కీలక మలుపు తిప్పిందని పేర్కొన్నారు. ఉద్యమంలో అమరులైన శ్రీకాంతాచారి, యాదయ్య, కిష్టయ్య త్యాగాలు చిరస్మరణీయమని, వారి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ అని అన్నారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి పథకాల ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్ర సహకారం లేకుండానే తెలంగాణను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలకు రూ. 2,500 ఆర్థిక సాయం, తులం బంగారం వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆరోపించారు. రైతులు ధాన్యం కోసం, మహిళలు తాగునీటి కోసం రోడ్డెక్కే పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సింగూర్ మరమ్మతుల పేరుతో రైతులకు సాగునీరు అందకుండా చేశారని, రైతులు హెచ్ఆర్సీని ఆశ్రయించిన తర్వాతే నీటి విడుదల జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ అస్తిత్వంపై మళ్లీ కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం మరో ఉద్యమం అవసరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల విధానాల్లో పెద్దగా తేడా లేదని, ప్రజా సంక్షేమంపై రెండూ నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని, తెలంగాణ ప్రజల అభిలాషలకు అనుగుణంగా ఉద్యమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యం. లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావు, కొ కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగా రెడ్డి, కౌన్సిలర్లు బట్టి ఉదయ్ దీపక్ కుమార్, మాయ. గంగమని, మాజీ కౌన్సిలర్లు, అంకం చంద్రకళ, మాయ మల్లేశం, ఆర్ కె. శ్రీనివాస్, భీమరి కిషోర్, మెదక్, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజాగౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ పట్టణం మెదక్, హవెలిఘనపూర్ మండల నాయకులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ పోరాటం ఓ చారిత్రాత్మకం

- మలిదశ ఉద్యమ పోరాట కమిటీ అధ్యక్షుడు- నర్సింలు



**హత్నూర, జూన్ 2 (జనంసాక్షి):** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు జరిగిన మలిదశ ఉద్యమ పోరాట ఘట్టం ఎంతో చారిత్రాత్మకమైనదని మలిదశ ఉద్యమకారుల పోరాట కమిటీ హత్నూర మండల అధ్యక్షుడు చెన్న నర్సింలు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కాసాల శివారులో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమ కారులు భట్టు మారుతి రాజు, బేగరి మల్లేశం, ఎండీ జహీర్, ఏర్పుల రాజు, బండగల్ల నర్సింలు, మన్నె మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మాసాయిపేట మండలాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెల్దుర్తి, జూన్ 2 (జనంసాక్షి):** వెల్దుర్తి మాసాయి పేట మండలాలలో మంగళవారం రోజున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సాగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆదర్శ్ ఎమ్మార్సీ కార్యాలయంలో సాంబయ్య వ్యవసాయ శాఖ కార్యాలయంలో విస్తరణ అధికారి అలీ మజీద్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయలక్ష్మి పతాకావిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో గనుల త్యాగఫలమే ఈ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చూస్తారని ఆమె అన్నారు ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీల పథకాలు ప్రతి పేద కుటుంబాలకు అందే విధంగా యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి సుధాకర్ గౌడ్ తలారి మల్లేశం నర్సింహారెడ్డి హౌస్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఘన సన్మానం

- ఉద్యమకారుల సంఘం కో-కన్వీనర్ నాచ శ్రీనివాస్ యాదవ్
- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారులకు చిరు సన్మానం
- త్యాగధనులను స్మరించుకున్న మహబూబ్‌నగర్ ఉద్యమకారులు



**మహబూబ్‌నగర్, అర్బన్ జూన్ 2(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారులకు చిరు సన్మానం నిర్వహించారు. స్థానిక ఉద్యమకారుల సంఘం కో కన్వీనర్ నాచ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ ఉద్యమకారులు ను శాలువాతో సత్కరిస్తూ వారు మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో విద్యార్థులు, యువకులు ప్రాణత్యాగాలు చేశారు. వారి ఆశయాలను నెరవేర్చే దిశగా అందరూ కృషి చేయాలని అదేవిధంగా తెలంగాణ ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకొని కన్వీనర్ నాచా శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక పోరాటాలు చేసి జైలుకు వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులను ఈ సందర్భంగా సన్మానించినారు సన్మానించబడిన వారిలో డి.వెంకట్ నర్సయ్య యాదవ్, మైత్రి యాదయ్య ముదిరాజ్, టీజీ కృష్ణ మొదలగు వారిని సన్మానించినారు జూన్ 21న హైదరాబాదులో జరుగు తెలంగాణ ఉద్యమ కారుల బహిరంగ సభకు హాజరు కావాలని ఈ సందర్భంగా వారిని కోరినారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించినారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలు అమరుల త్యాగాలు మరువలేనివి

- మార్కెట్ కమిటీ చైర్మన్ కీర్తన విట్టల్ రెడ్డి



**తూప్రాన్, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుల త్యాగాలు మరవలేని తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కీర్తన విట్టల్ రెడ్డి తెలిపారు మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సందర్భంగా పతాకావిష్కరణ చేశారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో యువత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించారని వారి త్యాగాలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ ,పురం రవి, జింక మల్లేష్ ,వెంకటేశం గుప్తా ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ యంజాల కీర్తన విఠల్ రెడ్డి
- అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు
- తెలంగాణ రాష్ట్రం ఉద్యమాలకు పురిటి గడ్డ
- దశాబ్దాల సుదీర్ఘ త్యాగాల పోరాటాల ఫలితం



**మనోహరాబాద్ జూన్3 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలో తూప్రాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపారు. జెండా ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ యంజాల కీర్తన విఠల్ రెడ్డి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాచారం గుట్ట ఆలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా మార్కెట్ వైస్ చైర్మన్ మామిళ్ల కృష్ణ పాలకవర్గం సభ్యులు సత్యనారాయణ మాడం శెట్టి వెంకటేష్ గుప్తా కొత్త కాపు శ్రీనివాస్ మోయిన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**పెద్ద శంకరంపేట, జూన్ 2 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండలంలో మంగళవారం ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేటలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ నారాయణ. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో క్రాంతి కుమార్. ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అధికారులు ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**మల్దకల్ జూన్ 2(జనంసాక్షి):** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాస్ హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు మండల నాయకులు శేఖర్ నాయుడుపార్టీ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలుమల్దకల్ మండల కేంద్రం, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాస్ హనుమంతు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు అంగన్వాడి పిల్లలకు దుస్తులు పంపిణీ



**నారాయణపేట జూన్ 2 (జనంసాక్షి):** నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగిరెడ్డి తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటాలకు పూలమాలలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు నిత్యావసర కిట్లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. యంపిఓ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సర్పంచ్ నాగిరెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మప్ప, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ సుజాత, అంగన్ వాడి టీచర్లు, మహిళ సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

## భారత్ మాల భూసేకరణను పరిశీలించిన అధికారులు



**కృష్ణ, జూన్ 2 (జనంసాక్షి):** జాతీయ రహదారి 167భారత్ మాలలో కోల్పోతున్న రైతుల భూములను ఆర్డీఓ ఎల్ రమేష్, తహశీల్దార్ శ్రీనివాస్, అర్‌డివో సతిష్, మంగళవారం పరిశీలించారు.కృష్ణ మండలం గుడేబల్లూర్, టై రోడ్డు ప్రాంతంలో భారత్ మాలలో కోల్పోతున్న భూములను పరిశీలించారు. భూములు కోల్పోయే రైతులకు పరిశీలించి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిఎవో అంజినేయులు, రైతులు, కున్ని సోమశేఖర్ గౌడ, మజ్జిగ సురేష, జే హుసెనప్ప, సోమ సంతోష, ఈ విజయ్ గౌడ్, పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మక్తల్, జూన్ 02 (జనంసాక్షి) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మక్తల్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ పి.రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ వాకిటి మానస హనుమంతు, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో రమేష్ ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సతీష్ కుమార్ జాతీయ పథకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు మహేష్, వెంకటేష్, పీకే నరసింహ, కృష్ణ, కోళ్ళ సంధ్య వెంకటేష్, చెన్నమ్మ,అనిత, రహీం పటేల్, ఎరుకలి శంకరమ్మ, నహీదా బేగం, మున్సిపల్ కమిషనర్ రాజయ్య, వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, పారేవుల విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్, ఫయాజ్, సాలంబిన్ ఉమర్ బస్రవి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- నివాళులు అర్పించిన మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి బ్యూరో జూన్2 (జనంసాక్షి):** తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా, స్వరాష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ సార్..తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా ఉంటారని మాజి మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయములో నిరంజన్ రెడ్డి తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకం మరియు పార్టీ జెండా ఆవిష్కరించారు. 9ఏండ్ల కేసీఆర్ సుపరిపాలన చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విధ్వంస పాలనకు విసిగి పోయారని ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజలు మళ్ళీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని, జయశంకర్ శయాలు స్ఫూర్తిగా తీసుకొని కేసీఆర్ అడుగుజాడలలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## మైనార్టీ విద్యా పథకం కింద దరఖాస్తులకు ఆహ్వానం

**- జిల్లా మైనారిటీ అధికారి సయ్యద్ అక్బర్ పాషా**



**గద్వాల నడిగడ్డ,జూన్ 2 (జనంసాక్షి);** 2026-27 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలనుకునే విద్యార్థులు డిగ్రీ లేదా ఇంజనీరింగ్‌లో కనీసం 60 శాతం మార్కులు, డాక్టరేట్ (పీహెచ్‌డీ) చేయాలనుకునే విద్యార్థులు పీజీలో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలని తెలిపారు. అలాగే విదేశీ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థులు మాత్రమే ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. స్ప్రింగ్ సీజన్-2026 కింద జనవరి 1, 2026 నుంచి జూన్ 2026 వరకు ఎంపిక చేసిన విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు.అర్హులైన విద్యార్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 30వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.. దరఖాస్తుకు సంబంధించిన ధ్రువపత్రాలను గెజిటెడ్ అధికారిచే ధృవీకరింపజేసి, ఈ-పాస్ ఐడీతో పాటు జూలై 31వ తేదీలోపు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, ఐడీఓసీ కాంప్లెక్స్‌లో సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8099059007 నంబర్‌ను సంప్రదిం చాలని అక్బర్ పాషా కోరారు.

## కెసిఆర్ నాయకత్వంలో విద్యార్థి, ఉద్యమకారుల పోరాట ఫలితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

**- ఉప్పల వెంకటేష్ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్**

**- కల్వకుర్తి తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం**



**కల్వకుర్తిరూరల్, జూన్02, (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి ,తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల స్థూపానికిపాలాభిషేకం చేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద వేసవి ఎండల దృష్టిలో పెట్టుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 78 రోజులపాటుఉచితంగా నిర్వహించిన అంబలి కేంద్రం,చలివేంద్రంముగింపు కార్యక్రమంలో పాల్గొనిఅక్కడఆర్య వైశ్యసంఘంవారు ఏర్పాటు చేసినఅన్నదానకార్యక్రమాన్నిప్రారంభించడంజరిగింది.

అక్కడినుండికల్వకుర్తిమున్సిపల్ కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీచెందిన సల్మా మైనార్టీకుటుంబంఇల్లులేక ఇబ్బందుపడుతున్నారని తెలుసుకొనివారి ఇంటివద్దకు చేరుకునిఇల్లునిర్మాణం చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కల్వకుర్తి నియోజక వర్గంలోఅన్నదాతనుఆదుకోవాలని సమయానికి వడ్లను,మొక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు వేయాలని కల్వకుర్తి తిరుపతి హైవే పైన వడ్లను ఎండపెట్టిన రైతుల వద్దకు వెళ్లి వారికి మద్దతుగా నిలవడం జరిగింది.అక్కడి నుండి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికిగురైన బిఆర్ఎస్ పార్టీ తర్నికల్ నాయకుడు సురేష్ గౌడ్ ఇంటికి చేరుకొని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలోసూర్య ప్రకాష్ రావు,భావండ్ల మధు,కౌన్సిలర్లు రాము నాయక్, మాజీ కౌన్సిలర్,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జడ్చర్ల, జూన్ 2 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గిరీష్, మేనేజర్ లక్ష్మన్న, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేష్, మాజీ చైర్ పర్సన్ పుష్పలత, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ఆయన నివాసంలో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బాదేపల్లి పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ నర్సింగ్ రావు, పోలీస్ స్టేషన్‌లో సీఐ కమలాకర్, మార్కెట్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ జ్యోతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన.. ఎంపీడీవో**



**వెల్దండ, జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో ఈసం కృష్ణయ్య జాతీయ పతాకావిష్కరణ గావించడం జరిగింది. అనంతరం కుప్పగండ్ల గ్రామాన్ని సందర్శించి గొల్లోనిగడ్డ సమీపంలో రెడ్డిచెరువు కుంటలో పూడికతీత పనిని సందర్శించి ఉపాధిహామీ కూలీలతో మాట్లాడటం జరిగింది.పని ప్రదేశంలో జాగ్రత్తగా ఉండాలని, కొలతల ప్రకారం పనిచేయాలని, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం గురించి అవగాహన కల్పించి ఎక్కువ మందికి లబ్ది చేకూరే విధంగా అర్హులైన వారు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకొని,అట్టి దరఖాస్తును ఎంపీడీఓకు అందజేయాలని, అర్హులైన వారికి రూ. 20 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని తెలియజేయడం జరిగింది. అనంతరం గ్రామంలో నిర్మాణంలో వున్న ఇందిరమ్మ ఇల్లును సందర్శించి త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారునికి సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ రమేష్, సర్పంచ్, లక్ష్మణ్ ఎంపీఓ,ఈశ్వర్ ఎపిఓ,శ్రీరాములు పంచాయతీ కార్యదర్శి, చంద్రకళ, ఫీల్డ్ అసిస్టెంట్, కృష్ణయ్య మేట్ జరిగింది.

## సేవా పథకం పొందిన కృష్ణ ఏఎస్ ఐ సురేందర్ బాబు...

**- అభినందించిన జిల్లా ఎస్పీ వినీత్, ఎసై నవిద్**



**కృష్ణ, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ సేవా పతకాలలో నారాయణపేట జిల్లా పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.ఈ సందర్భంగా పతకాలకు ఎంపికైన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమ శిక్షణ, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పతకాలను ప్రదానం చేయడం సంతోష కరమని పేర్కొన్నారు.కృష్ణ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ, ఏ.బి. సురేందర్ బాబు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.భవిష్యత్తులో మరింత ఉత్తమ సేవలు అందిస్తూ పోలీసు శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు శాఖలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం, పోలీసు శాఖ నుండి తగిన గుర్తింపు అందిస్తోందని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఆర్టీవో మెగా గాంధీని శాలువాతో సన్మానం



**నారాయణపేట, జూన్ 2 (జనంసాక్షి):** రెండేళ్లపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఆర్టీవో మేఘగాంధీని మంగళవారం ట్రాస్మా ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్ నెస్ విషయంలోనూ నమ్రతగా వ్యవహరిస్తూ నిబంధనల ప్రకారం పూర్తి చేసేవారని అన్నారు. విద్యశాఖ తో సమన్వయం చేసుకుంటూ అవసరమైన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్ కుమార్, డీఈఓ కార్యాలయ సిబ్బంది రాజేంద్రకుమార్, యాదయ్య శెట్టి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**మల్దకల్, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మల్దకల్ మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్ మండల వనరుల కేంద్రం మల్దకల్ నందు, పి యం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రీ ప్రైమరీ నర్సరీ, లీకేజీ, యూకేజీ తరగతులను ఈ విద్యా సంవత్సరం నుంచి ఎంపీ పీఎస్ మల్దకల్, బిజ్వారం, మద్దెలబండ,పాల్వాయి పాఠశాలలయందు ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలం గాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ,మండల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యాశాఖ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రశంసపత్రం కలెక్టర్ చేతుల మీదుగా అందుకుంటున్న పీఎం శ్రీ జిహెచ్ఎం



**మల్దకల్ జూన్ 2(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ లో కొనసాగించిన వేసవి శిబిరంలో విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కార్యక్రమాలు,పర్యావరణం సంబంధించిన పాటలు, నాటికలు తదితర అంశాలయందు శిక్షణను ఇప్పించినందుకుగాను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రశంశాపత్రాన్ని అందుకున్న మండల విద్యాశాఖాధికారి జి.సురేష్ ఈ సంద ర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## సోనియా గాంధీ గారి చారిత్రాత్మక నిర్ణయంతోనే తెలంగాణ సాకారం

**- శ్రీరంగాపూర్ సర్పంచ్ ముంత మద్దిలేటి**



**శ్రీరంగాపూర్, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ తల్లి చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిన శ్రీరంగాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులుఅమరవీరుల త్యాగాలను, కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగరాజు గారి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో పాల్గొన్న శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ ముంత మద్దిలేట్టీ తహసీల్దార్ వరలక్ష్మి మరియు శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి చిత్రపటానికి సర్పంచ్ మద్దిలేటి గారు ఘన నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీయం రాజేంద్రప్రసాద్ యాదవ్ , తహసీల్దార్ వరలక్ష్మి , శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ముదిరాజ్ , ఉపసర్పంచ్ ఖాజా , మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న , గ్రామ అధ్యక్షులు కుమ్మరి గోవింద్,గ్రామ ఉపాధ్యక్షులు రామరాజు, పసుల రాముడు, వార్డ్ మెంబర్లు ఆంజనేయులు, పసుల శేఖర్,పుష్పలత, రాజ్యలక్ష్మ , చింతలి శారద,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అలుపెరుగని పోరాటంతోనే తెలంగాణ సాధించుకున్నాం

**- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**
**- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**మక్తల్, జూన్ 02 (జనంసాక్షి):** ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అలుపెరగని పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించకున్నామని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం బిఆర్ఎస్ గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలను ఏకం చేసి మిలియన్ మార్చ్ వంటి ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వంలో కదలిక తీసుకువచ్చి తప్పని పరిస్థితుల్లో పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పెట్టాల్సిన పరిస్థితి కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ పోరాటం వల్ల ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయింది అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రాణాలు అడ్డుపెట్టి సాధించిన కేసీఆర్ పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేశారని అన్నారు .కేసీఆర్ పాలనలో 24 గంటల ఉచిత కరెంటు అందించడంతోపాటు వ్యవసాయ రంగాన్ని వలసలు వెళ్లిన తెలంగాణకే ఇతర రాష్ట్రాల నుండి వలసలు వచ్చే విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూడా కేసీఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీల మాయలో పడ్డ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే గడిచిన రెండున్నరేళ్లలో ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని అన్నారు .మళ్ళీ సారే రావాలి తెలంగాణ అభివృద్ధి జరగాలి అంటూ తెలంగాణ ప్రజానీకం ఎదురుచూస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సాక్షిగా రాబోయే రోజుల్లో కేసీఆర్ తిరిగి అధికారం చేపట్టడం ఖాయమని ఆదిశగా పార్టీ శ్రేణులు ప్రజలు సన్నద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికి అక్కడ ఎండ కడుతూ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్, మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ దేవర మల్లప్ప, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, నాయకులు చిన్న హన్మంతు, అన్వర్ హుస్సేన్,జగ్గలి రాములు, మొగులప్ప ,బండారి ఆనంద్, మహమూద్ ,జుట్ల శంకర్, ఈశ్వర్ యాదవ్ ,నేతాజీ రెడ్డి , జె.సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**అమరచింత, జూన్ 2 (జనంసాక్షి):** మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నూరుర్ నజీర్ అంబేద్కర్ జయ శంకర్ మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా 9 మహిళా సంఘాలకు ఒక కోటి 34 లక్షల 50 వేల చెక్కును మహిళలకు సభ్యులకు అధికారులు కమిషనర్ నూరు నజీబ్. యువరాజు మహిళలకు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మేర్వరాజు కో ఆప్షన్ సభ్యులు అజయ్ తోఫిక్ మున్సిపల్ ప్రభాకర్ చిన్న ప్రేమ రాజుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**మల్దకల్ జూన్ 2(జనంసాక్షి):** తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి గ్రామస్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గ్రామస్థులకు ఇంటి పరిసర ప్రాంతంలో స్వంతంగా కూరగాయలు పండించడం కొరకు కూరగాయ విత్తనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్,ఆశ వర్కర్, గ్రామస్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉర్కొండ జూన్ 02, (జనంసాక్షి);**ఊరుకొండ మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తహసిల్దార్ యూసుఫ్ అలీ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు, కార్యాలయ సిబ్బంది వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వీపనగండ్ల, జున్ 3 (జనంసాక్షి):** వీపనగండ్ల, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వీపనగండ్ల మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీపనగండ్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ బాలపీరు, కాంగ్రెస్ నాయకులు, ఆయా శాఖల అధికారులు, వార్డు సభ్యులు, అగ్రికల్చర్ ఏవోలు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యాలయాల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

- తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి
- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన అధికారులకు ప్రశంసాపత్రాలు
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్య కార్యక్రమాలు
- వివిధ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు
- జిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**గద్వాల నడిగడ్డ,జూన్ 2 (జనంసాక్షి);** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ముందుకెళ్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ & ప్రభుత్వ సలహాదారు క్రీడా వ్యవహారాలు ఎ.పి.జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర అతిథులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూజా కార్యక్రమం అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాంస్కృతిక సారధి కళాకారులచే తెలంగాణ గీత ఆలాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వారి త్యాగాల పునాదులపైనే నేటి తెలంగాణ అభివృద్ధి సాధిస్తోందని పేర్కొంటూ, అమరుల కుటుంబాలు, ఉద్యమకారులకు ప్రణామాలు తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర విధానాల రూపకల్పన, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, పారదర్శక సుపరిపాలన అనే నాలుగు కీలక అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక విధానాలను రూపొందించగా, ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ థీమ్స్‌పై జిల్లావ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలకు చేరవేసినట్లు తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ జిల్లాలో ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా 3 కోట్ల 2 లక్షల 75 వేల మంది మహిళలకు ఇప్పటివరకు సుమారు రూ.117 కోట్ల 45 లక్షల 7 వేల విలువైన ప్రయోజనం కల్పించగా, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 16 వేల 391 మందికి రూ.46 కోట్ల 32 లక్షల వ్యయంతో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా 58 వేల 113 మంది రైతులకు రూ.513 కోట్ల 99 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతు భరోసా కింద 1 లక్ష 74 వేల 350 మంది రైతులకు రూ.157 కోట్ల 17 లక్షల సాయం అందించామని తెలిపారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తూ, 76 కొనుగోలు కేంద్రాల ద్వారా 48 వేల 15 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 6 వేల 215 మంది రైతులకు రూ.105 కోట్ల 15 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. సన్నరకం వరికి బోనస్‌గా 14,200 మంది రైతులకు రూ.48 కోట్ల 58 లక్షల 26 వేలు అందించినట్లు తెలిపారు. ఏప్రిల్--జూన్ 2026 కాలానికి జిల్లాలోని 1 లక్ష 89 వేల 210 రేషన్ కార్డుల పరిధిలో 6 లక్షల 72 వేల 70 మందికి 12,645 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యాన్ని ముందస్తుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతూ, మొత్తం 4 లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. జిల్లాకు 6,899 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 649 ఇళ్లు పూర్తై 388 కుటుంబాలు గృహప్రవేశం చేశాయని, మరో 4,889 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. రూ.500 గ్యాస్ పథకం ద్వారా 95 వేల 736 మందికి రూ.13 కోట్ల 84 లక్షల 64 వేల సబ్సిడీ అందించగా, గృహజ్యోతి కింద 87,845 కుటుంబాలకు చెందిన 9 లక్షల 96 వేల 717 జీరో బిల్లులపై రూ.25 కోట్ల 93 లక్షల 67 వేల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. చేయూత పెన్షన్ పథకం ద్వారా 67,218 మందికి ప్రతి నెల రూ.16 కోట్ల 55 లక్షల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలోని 8,231 స్వయం సహాయక, వృద్ధుల, దివ్యాంగుల, స్నేహ సంఘాల్లో 87 వేల 22 మంది మహిళలు సభ్యులుగా ఉండగా, 2026-27 ఆర్థిక సంవత్సరంలో 2,283 సంఘాలకు రూ.17 కోట్ల బ్యాంకు రుణాలు,1,095 మంది సభ్యులకు స్త్రీనిధి ద్వారా రూ.52 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వివరించారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జనవరి 2025 నుంచి మే 2026 వరకు 62 ప్రభుత్వ పాఠశాలల్లో 3 వేల 350 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించగా, 18 జాబ్ మేళాల ద్వారా 119 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తూ అర్జీలపై సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అనంతరం బాలభవన్, దివ్య, రెబల్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో అలరించారు, వారి ప్రతిభను గుర్తిస్తూ ముఖ్య అతిథులు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ, విద్య, పంచాయతీరాజ్, ఎస్సీ అభివృద్ధి, యువజన క్రీడలు, వైద్య ఆరోగ్య, అటవీ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక, పరిశ్రమల, పోలీస్,



తదితర శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. మహిళల ఆర్థిక సాధికారతకు 172 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.18 కోట్ల 38 లక్షల 40 వేల విలువైన చెక్కులను ముఖ్య అతిథులు పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వారు పరిశీలించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జెడ్పి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్మృతి వనంలోని అమరవీరుల స్మారక



స్థూపము వద్ద ముఖ్యఅతిథి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పాంజలితో నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన జిల్లా వాసులు పాశం సర్వరెడ్డి, కొట్టం వేణుగోపాల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ముఖ్య అతిథి, ఇతర అతిధులు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, వాల్మీకి బోయ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ జయ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగ రావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**అయిజ, జూన్ 2 (జనంసాక్షి):** అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ అందజేసిన చైర్మన్, కౌన్సిలర్లు.

ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుమారు 1,200 మందికి పైగా విద్యార్థులు, యువకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని. అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వరాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, సంతోషంగా ఈ వేడుకలను జరుపుకుంటున్నాం. వారి త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలిఅని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాలు, ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

- అమరుల త్యాగాలు మరువలేనిది
- డిసిసి ఉపాధ్యక్షులు టి.సాయి చరణ్ రెడ్డి



**ఖిల్లా ఘనపురం, 2జూన్, (జనంసాక్షి):** మండల కేంద్రం లో నీ స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యం లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా జాతీయ జండా ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ నినిదలతో కృతజ్ఞతలు తెలిపారు,. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి సి సి ఉపాధ్యక్షులు టి సాయి చరణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ,,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉదారంగా వ్యవహరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం లో ఆమె కృషిని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరని అలాగే ఎందరో అమరుల త్యాగాలు ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అని వారి త్యాగాలు మరువలేనిది అని ఈ సందర్భంగా సాయి చరణ్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో దిశ కమిటీ జిల్లా సభ్యులు మూడవత్ రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తగోళ్ల కృష్ణయ్య, సింగల్ విండో ఉపాధ్యక్షులు క్యామ రాజు, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, వార్డు సభ్యులు లింగ స్వామి, మునగాల బాబు, క్యామ బాలరాజు,నాగేష్, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

## వాసురం తండాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**ఖిల్లా ఘనపురం, 2 జూన్, (జనంసాక్షి):** మండల పరిధిలోని వాసురం తండాలో జూన్ రెండు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక సర్పంచ్ మూడవత్ విజయ రవి నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జండను ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా సర్పంచ్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంపై పలువురు నాయకులు మాట్లాడారు, ఈ కార్యక్రమంలో లో సర్పంచ్ విజయ రవి నాయక్ ,ఉప సర్పంచ్ శిరోలి హన్మంత్ నాయక్, వార్డ్ మెంబర్ పాత్లావత్ లలిత బాయి ,జరుప్ల మోతి బాయి ,ముడావత్ రుక్క బాయి ,కార్యదర్శి జాంగీర్, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై లైంగిక దాడి.. చోరీ కేసును ఛేదించిన వనపర్తి పోలీసులు

**- నిందితుడు అరెస్ట్.. బంగారం, నగదు, 14 మొబైల్స్, ద్విచక్ర వాహనం స్వాధీనం**
**- విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ సునీత రెడ్డి**



**వనపర్తి బ్యూరో, జూన్ 2 (జనంసాక్షి):** దాదాపు 55 సంవత్సరాల ఓ వృద్ధురాలిపై అత్యాచారం చేసి.. చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు వనపర్తి ఎస్పీ సునీతా రెడ్డి తెలిపారు. మంగళవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ సునీత రెడ్డి మీడియా తో మాట్లాడారు. గత నెల మే 30న మాయమాటలు చెప్పి మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని.. వనపర్తి రూరల్ స్టేషన్ పరిధిలోని శ్రీ మేధా టౌన్ షిప్ సమీపంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి తనపై లైంగిక దాడి చేసి, అనంతరం ఆభరణాలు, నగదు దొంగలించాడని ఓ వృద్ధురాలు రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని.. డీఎస్పీ గిరిబాబు, సీఐ రత్నం నేతృత్వంలో దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్, మొబైల్ టవర్ లొకేషన్ వంటి సాంకేతిక సహాయంతో జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండలం,ఆలూరు గ్రామానికి చెందిన నిందితుడు కుర్వ నవీన్(24) అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితుడు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి 07 గ్రాముల మంగళ సూత్రం, చెవి కమ్మలు (సుమారు 40 వేలు), ఐదు వేల రూపాయల నగదు, ఒక కత్తి, ఒక మోటర్ బైక్, నిందితుడి సెల్ ఫోన్ తో పాటుగా 14 మొబైల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి సమాచారం తెలుపుతామని ఆమె పేర్కొన్నారు. చోరీ కేసును ఛేదించిన సీఐ రత్నం, ఎస్సైలు రుషికేష్, హరిప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్ నవీన్, ఆంజనేయులు, రఫీ, అభిషేక్, యుగంధర్ గౌడ్,లను జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డులను అందజేశారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**రాజాపూర్, జూన్ 2 (జనంసాక్షీ):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామగ్రామాణ జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో రాధాకృష్ణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజాశేఖర్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు యాదయ్య, విక్రమ్ రెడ్డి, శ్యామ్ సుందర్, నరహరి, రమణ, రమేష్, బీఆర్ఎస్ నాయకులు సత్తయ్య, యాదగిరి, నర్సింహా, బీజేపీ నాయకులు ఆనంద్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఉర్కొండలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**- జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి**



**ఉర్కొండ జూన్ 02,(జనంసాక్షి);** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. సందర్భంగా జాతీయ జెండాను,బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్నాలుగేళ్ళు అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు. కేసీఆర్‌తో ఉద్యమంలో పాల్గొని తెలంగాణ కోసం పదవుల్ని త్యాగం చేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా నిలబెట్టిందన్నారు. రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి విమర్శించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి సూచించారు. అనంతరం ఉరుకొండ పేటలో మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరవీరుల స్మారక టోర్నమెంటులో పాల్గొన్నారు. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన గుండ్లగుంటపల్లి, బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుటాన్ దొడ్డి వాసికి గిన్నిస్ రికార్డు



**ఎర్రవల్లి, జూన్2 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి గ్రామవాస్తవ్యులు గువ్వ పెద్ద బీసన్న ద్వితీయకుమారుడు డా.రెవ, జి.బి. నాగవర్ధన్ రాజుకి ఒకటి కాదు, రెండు అధికారిక గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిళ్లను విజయవంతంగా సాధించారు. సాధించడానికి అద్భుతమైన పట్టుదల, అవసరమైన అంకితభావం అసాధారణమైన ప్రతిభకు గుర్తింపుగా మొదటి రికార్డ్ 2025 ఏప్రిల్ 04. న కర్ణాటక సంగీత సరళి స్వరాలను ఆలపిస్తు కీబోర్డ్ ప్లే చేసినందున గిన్నిస్ రికార్డు లో నమోదు కావడం జరిగింది. అలాగే రెండవ రికార్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షమున దక్షిణ భారతదేశ శాస్త్రీయ సంగీత సరళీస్వరములతోపాటు జాతీయ గీతాన్ని ఏకదాటిగా గంటపాటు ఆలపిస్తూ ఎలక్ట్రానిక్ మ్యూజికల్ కీబోర్డ్ ప్లే చేసినందువలన ప్రశంసా పత్రంను గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ వారు అందించారు. వీరి అద్భుతమైన విజయాలు ఆచంచలమైన నిబద్ధత మానవ విజయ పరిధులను విస్తరింపజేశాయి, మనందరికీ ప్రగాఢమైన స్ఫూర్తిని అందిస్తున్నాయి. డా. రెవ, జి, బి, నాగవర్ధన్ రాజు మనప్రాంతం వారు అయినందుకు ఇది మనందరికీ గర్వకారణం. మే 29న శుక్రవారము ఈ పురస్కారం ప్రదానం చేయబడగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా మరోసారి గిన్నిస్ రికార్డు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. గిన్నిస్ రికార్డ్ జిల్లా వాసికి రెండుసార్లు రావడం గర్వకారణం అని తెలిపారు.

## ఉపాధి పనుల్లో ఇద్దరికి పాముకాటు



**ఎర్రవల్లి,జూన్2(జనంసాక్షి):** గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ధర్మవరంలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. ఉదయం ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన సకినాబేగం, పుల్లమ్మ అనే ఇద్ద రు మహిళా కూలీలను అకస్మాత్తుగా ఒక పాము కాటేసింది. దీంతో తోటి కూలీలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమా చారం అందుకున్న పంచాయతీ కార్య దర్శి నాగరాజు, ఫీల్డ్ అసి స్టెంట్ సాయిబాబా వెంటనే స్పందించి, బాధితులను 108 అంబు లెన్స్ అలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయ పథాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్**



**నాగర్ కర్నూల్, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందని, నీళ్లు,నిధులు, నియామకాలతో ఏర్పడిన రాష్ట్రం. అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని, భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర చాలా కీలకమని, ప్రజలకు మరింత చేరువై బాధ్యతాయుతమైన సేవలు అందించడం ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, డిసిఆర్బి సీఐ ఉపేందర్ రావు, ఆర్ ఐ జగన్, ఆర్ఎస్ఐ శివాజీ, ఎస్సైలు పర్వతాలు, రమేష్, నరేష్, వెంకట్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగస్ఫూర్తితో తెలంగాణ ముందుకు సాగాలి



**గండీడ్, జూన్ 01 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల కొంరెడ్డి పల్లి స్కూల్ కమిటీ చైర్మన్ కల్పన అంశాలను వివరించడం జరిగింది. కొంరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణవేణి మేడం గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా, ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమలో ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కల్పన గారు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**అయిజ జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జోగుళాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సంకాపురం రాముడు. అయిజ పట్టణ కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయం లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సంకా పురం రాముడు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి బ్యూరో జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చిరస్మరణీయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకునేందుకు ఎందరో విద్యార్థులు ఆత్మ బలిదానం చేసుకున్నారు, తెలంగాణ ప్రజలు ఉద్యోగులు కర్షకులు కార్మికులు విద్యార్థులు ఎంతోమంది రోడ్లపైకి వచ్చి నిరసనను బలంగా వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని, అనేక రాజకీయ ఒత్తిళ్లు మరియు సవాళ్లను ఎదుర్కొంటూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ గారు చూపిన చొరవ వల్లనే తెలంగాణ రాష్ట్రం కల సాకారమైందన్నారు.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పది సంవత్సరాలు గత పాలకుల పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ విగ్రహాలుగా గద్వాల చేనేత పార్క్ బోర్డులు!






**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2(జనంసాక్షి):** చేనేత కళకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. గద్వాల చీరలకు దేశ విదేశాల్లో పేరు ఉన్నప్పటికీ, చేనేత కార్మికుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి విస్తరణ కోసం ప్రతిపాదించిన గద్వాల చేనేత పార్క్ మాత్రం ఏళ్ల తరబడి కాగితాలకే పరిమితమైందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2007లో గద్వాల పట్టణానికి 9 కిలోమీటర్ల దూరంలో పుట్టన్ పల్లి స్టేజి సమీపంలోని ఎర్రవల్లి చౌరస్తా వద్ద ప్రధాన రహదారి పక్కన 47.25 ఎకరాల భూమిని చేనేత పార్క్ కోసం కేటాయించారు. అనంతరం 2008 అక్టోబర్ 5న ముఖ్య మంత్రి హోదాలో ఆయన శంకుస్థాపన చేసి, సుమారు రూ.50 లక్షల తో స్థలానికి బౌండరీస్ హద్దులు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర విభజన అనంతరం కూడా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. 2018 జనవరి 31న అప్పటి చేనేత, జౌళి శాఖ మంత్రి కేటీఆర్ గద్వాలలో పర్యటించి మరోసారి చేనేత పార్క్‌కు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ సందర్భంగా కామన్ వర్క్ షెడ్, పరిపాలన భవనం, ప్రహరీ గోడ తదితర మౌలిక వసతుల నిర్మాణానికి భారీ ప్రణాళికలు ప్రకటించారు. 2022లో సుమారు రూ.52 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టుకు డీపీఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్.) సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించినట్లు సమాచారం. తొలి విడతలో రూ.21 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదించినప్పటికీ, మాస్టర్ వీవర్స్ నుంచి 30 శాతం వాటా చెల్లించాలని నిబంధన విధించడంతో ప్రాజెక్టు ముందుకు కదల్లేదని చేనేత వర్గాలు చెబుతున్నాయి. దశాబ్దాలుగా గద్వాల చేనేత పార్క్ పేరు వినిపిస్తున్నా, భూమి కేటాయింపులు, శంకుస్థాపనలు, ప్రకటనలకే పరిమితమైందని కార్మికులు విమర్శిస్తున్నారు. చేనేత రంగం సంక్షోభంలో ఉన్న ఈ సమయంలో పార్క్ నిర్మాణం జరిగితే ఆధునిక వసతులు, శిక్షణ, మార్కెటింగ్ అవకాశాలు, వేలాది కుటుంబాలకు ఉపాధి లభించే అవకాశముందని వారు పేర్కొంటున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో చేనేత రంగ పునరుద్ధరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్వాల చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న చేనేత పార్క్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్మికులు కోరుతున్నారు.

"శంకుస్థాపనలతో కాదు..

నిర్మాణాలతోనే చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి. గద్వాల చేనేతకు తగిన గౌరవం దక్కాలంటే చేనేత పార్క్‌ను వెంటనే కార్యరూపం దాల్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చివరి శ్వాసవరకు తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన ప్రొఫెసర్ జయశంకర్

**- కాంగ్రెస్ పార్టీ ద్వంధవైఖరి, ప్రజాభీష్ట వ్యతిరేక విధానాలు జయశంకర్ అసహ్యించుకున్నారు**
**- శూన్యంలో సునామి సృష్టించిన నాయకుడు కె.సి.ఆర్**
**- కె.సి.ఆర్ తెలంగాణ ప్రజల నిరాశ, నిస్పృహలు దూరం చేసిన ఉద్యమ నాయకుడు : నిరంజన్ రెడ్డి**



**వనపర్తి రూరల్, జూన్ 02, (జనంసాక్షి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయములో మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ గారి విగ్రహానికి నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించి జాతీయ పతాకం మరియు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రొఫెసర్ జయశంకర్ తన 16వ ఏటనే తెలంగాణ ప్రాధాన్యత వివరిస్తూ ఇతరులకు స్పూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మకద్రోహ పార్టీగా మొదటి నుండి రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ, ఎన్.టి.ఆర్ పునరుద్ఘాటించారు. వారి మార్గదర్శనములో కె.సి.ఆర్ తన శ్వాస, ధ్యాస తెలంగాణ రాష్ట్ర సాధనంగా ఉద్యమం 14ఏండ్లు అహింస హితంగా ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాధించి ప్రజలలో నెలకొన్న నిరాశ, నిస్పృహలు దూరం చేసిన మాహా నాయకుడు కె.సి.ఆర్ అని కొనియాడారు. జయశంకర్ గారి ఓడవని ముచ్చట పుస్తకం కె.సి.ఆర్ స్పూర్తిగా తీసుకొని రాష్టాన్ని సాధించి 9 ఏండ్లు సుపరిపాలన అందించారని అన్నారు.

**రెండేండ్లలో ప్రజల తిరస్కారానికి గురైన కాంగ్రెస్...**

కె.సి.ఆర్ 9ఏండ్ల సుపరిపాలన చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విధ్వంస పాలన చూసి విసిగి పోయారని ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణ మాఫీ చేయకుండా యూరియా సకాలంలో పంపిణీ చేయకుండా, కరెంట్ కోతలతో సతాయించినా, పండించిన పంటలు కొనుగోలు చేయకుండా రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ పార్టీ ఆగం కాక తప్పదు. అంతేకాకుండా మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీలు, కె.సి.ఆర్ కిట్టు, గ్యాస్ సబ్సిడీ, దళిత బంధు, బి.సి.బంధు వంటి పథకాలకు మంగళం పాడారని ఆయన దుయ్యబట్టారు. ప్రజలు మళ్ళీ కె.సి.ఆర్ రావాలని కోరుకుంటున్నారని జయశంకర్ గారి ఆశయాలు స్పూర్తిగా తీసుకొని కె.సి.ఆర్ అడుగుజాడలలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనకు ఏకదీక్షతో పోరాడిన సిపిఐ : రమేష్



**వనపర్తి రూరల్, జూన్ 02, (జనంసాక్షి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా సిపిఐ జాతీయ రాష్ట్ర పార్టీలు పోరాడాయని, ప్రత్యేక తెలంగాణలో అమరుల ఆశయ సాధనకు అవసరమైతే మరో పోరాటం చేయాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. వనపర్తి ఆఫీస్ లో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కళావతమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. నిజాం నుంచి తెలంగాణ ప్రజల విముక్తికి సిపిఐ పోరాడి విజయం సాధించింది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని ఉద్యమాలు చేసిందన్నారు. అయినా ఫలితం రాకపోవడంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన తోనే తెలంగాణ ప్రజల అభివృద్ధి సాధ్యమని భావించిందన్నారు. నీళ్లు నిధులు నియామకాల పట్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం యువత బలిదానాలు చేసుకోవడంపై సిపిఐ చలించిందన్నారు. నీళ్లు నిధులు నియామకాల హామీలు అమలయ్యేదాకా, అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేదాకా సిపిఐ పోరాడుతుందని ప్రజలు అండగా నిలవాలన్నారు. సిపిఐ వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, నేతలు చిన్న కుర్మయ్య లక్ష్మీనారాయణ శేఖర్ వంశీ ఎర్ర కురుమయ్య శిరీష రూప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వేడుకలు



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 2(జనంసాక్షి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యా లయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేక మంది మహనీయుల త్యాగాలు, ఉద్యమాల ఫలితంగా ఏర్పడిందని, రాష్ట్ర అభివృద్ధిలో శాంతిభద్రతలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అన్ని రంగాల్లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా పోలీస్ శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన వాహనాలు, సౌకర్యాలతో తెలంగాణ పోలీస్ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పోలీసులు తమ విధులను వృత్తి దైవంగా భావించి క్రమశిక్షణతో నిర్వహించాల ని, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. ప్రజలందరికీ ఎలాంటి వివక్ష లేకుండా సమానమైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (డీఏఆర్) ఎం.డి. రియాజ్ హూల్ హక్, డీఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, సైదులు, ఆర్ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్సైలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జిల్లా ఏర్పడినప్పటి నుండి తొలిసారి మహిళా పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహణ**



**నాగర్ కర్నూల్, జూన్ 2 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీతో కలిసి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి చిన్నారెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ పూలమాలవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, వారి త్యాగాలు ఎప్పటికీ మరువలేమని తెలిపారు. అదేవిధంగా గడిచిన 12 ఏళ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధిని రాష్ట్ర ప్రజలందరికీ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ రేవంత్ చంద్ర, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, మరియు జిల్లాలో ఉన్న అధికారులు పాల్గొన్నారు.

## గద్వాలకు సీఎం రేవంత్ రెడ్డి రాక..పెండింగ్ పనులపై ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ...

**- మోక్షమెప్పుడెప్పుడంటూ నిరీక్షణ!**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (జనంసాక్షి):** జిల్లాకు ముఖ్యమంత్రి రాక ఖరారు కావడంతో స్థానికంగా అభివృద్ధి ఆశలు చిగురిస్తున్నాయి. అయితే, గతంలో మంజూరై ఇప్పటికీ అటకెక్కిన, మందగించిన వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. సీఎం పర్యటన ఈ పెండింగ్ పనులకు ఊతమిస్తుందని, స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**100 పడకల ఆసుపత్రి:** అత్యవసర వైద్యం కోసం ప్రజలు కర్నూలు, మహబూబ్‌నగర్ వంటి నగరాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. దీని నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో, త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజల నుంచి డిమాండ్ ఉంది.

**నెట్టెంపాడు నిర్వాసితుల ఆర్&ఆర్ సెంటర్:** నెట్టెంపాడు ముంపు గ్రామాల నిర్వాసితులకు ప్రభుత్వం తరలింపు పరిహారం, మరియు ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి స్థాయిలో జరగలేదు.

**35 ఎకరాల స్థలంలో అభివృద్ధి పనులు:** గద్వాల నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ, వ్యవసాయ గోదాములు, పీఏసీఎస్ భవనాలు మరియు సబ్‌స్టేషన్ల కోసం కేటాయించిన స్థలాల్లో ఇంకా పనులు ప్రారంభం కావాల్సి ఉన్నాయి.

**జిల్లా గ్రంథాలయం & రోడ్డు మార్గాలు:** పాత భవనాలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కోసం నూతన జిల్లా గ్రంథాలయ నిర్మాణం మరియు పలు గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే బీటీ రోడ్ల మరమ్మతులు పెండింగ్‌లో ఉన్నాయి.

**జూరాల డ్యామ్ దగ్గర బృందావనం పార్క్:** జూరాల డ్యామ్ సందర్శించే సందర్శకులకు ఎలాంటి వసతులు లేక సందర్శకులు నిరుత్సాహ పడుతున్న సందర్భాలు నిర్మాణాంతరం ఇబ్బందులకు గురి అవుతూనే ఉన్నారు. డ్యాం రైట్ సైడ్ ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ వినిపిస్తూనే ఉంది. నిర్మాణం కోసం పనులు మొదలుపెట్టి మొదట్లోనే ఆపేశారు.

# పేట కలెక్టరేట్‌లో అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 2(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో మంగళ వారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి రాష్ట్ర పశు వశం వర్ధక, పాడి పరిశ్రమ అభి వృద్ధి, మత్స్య ,క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి,జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మెన్ ఆలుగడ్డ కాంత్ కుమార్ ,కలెక్టరేట్ ఏ వో, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## కేజిబివిలో అతిధి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం




**కృష్ణ, జూన్ 2 (జనంసాక్షి):** మండలం పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి హిందుపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఉపాధ్యాయ, అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీక రిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శాలిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో సిఆర్ టి (తెలుగు)1 పోస్టు, బి.ఎడ్ సంబంధింత సబ్జెక్టులో పీజీ అర్హత కలిగి ఉండాలనీ. బాటనీ 1 పోస్టు పిజి ,బిఈడి ,అదేవిధం గా పీఈటి అర్హత బిపెడ్ గల జిల్లా స్థానికత కలిగి ఉన్న మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.అభ్యర్థులు కస్తూర్బా గాంధీ పాఠశాలో దరఖాస్తులను ఈనెల 3 నుంచి 06 తేదీ వరకు అందించాలని సూచించారు.

## తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- వనపర్తిలో అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో జూన్ 2 (జనంసాక్షి):** వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపాన్ని మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినో త్సవ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరులకు పుష్పాం జలి ఘటించి వారి త్యాగాలను స్మరించుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.వారి పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం గా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటం ఎంతో గొప్పదని కొనియాడారు.అమరవీరుల ఆశయాలకు అను గుణంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్య త అని ఎమ్మెల్యే అన్నారు.అమరవీరుల స్థూపం వారి త్యాగాలను గుర్తు చేస్తూ భావితరాలకు స్ఫూర్తినిచ్చే స్మారక చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు.

## పేట బిజెపి కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

**- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పెద్దపీట**
**- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ**

**నారాయణపేట జూన్ 2 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రం లోని బిజెపి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాని ఆవిష్కరించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఎస్ టి పి కింద మురుగునీటి శుద్ధి కోసం 3వేల 975 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.అలాగే 2 టైర్ నగరాల అభివృద్ధికి 1,420 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ట్రైబల్ ఆర్ ఉత్తర భాగానికి కేంద్రం పచ్చ జెండా ఊపింద ని161 కిలో మీటర్ల 6 లైన్లు రోడ్డుకు టెండర్లు పిలిచిందని తెలిపారు.అలాగే హైదరాబా ద్ మెట్రో ఫేజ్ 2 కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని నిర్మాణ వ్యయంలో 50 శాతం కేంద్రం భరిస్తుందని కేంద్రం ప్రకటించిందని అన్నారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

**- నాటి అమరులను స్మరిస్తూ భవిష్యత్తు అభివృద్ధి పై దృష్టి సారి ఇద్దాం**
**- రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**
**- తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**
**- జాతీయ జెండా ఎగరవేసిన మంత్రి వాకిటి శ్రీహరి**



**మక్తల్, జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలిదశ మలిదశ ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగ ఫలితమే నేడు మనమంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మలిదశ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు అమరులయ్యారని వారి త్యాగం వల్లే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. నాటి అమరులను స్మరిస్తూ నేడు అభివృద్ధి సాధిద్దామని మంత్రి శ్రీహరి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుడు జి .నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన తెలంగాణ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమరుల చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. అక్కడే ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజ్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి చివరి వరకు మక్తల్ లో ఉద్యమాన్ని నడిపించిన వారందరిని మంత్రి గుర్తు చేసుకుంటూ అమరులైన వారికి నివాళులర్పించారు. ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జి.నీలప్ప ముదిరాజ్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయ్యాక కూడా ప్రతి ఏడాది జూన్ రెండుగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తూ అన్ని పార్టీల నాయకులను ఉద్యమకారులను సమీకరించి వేడుకలు జరపడం ఎంతో అభినందనీయమని అన్నారు. సుదీర్ఘ పోరాటం అమరుల త్యాగం వల్ల సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నాడు సహకరించి అధికార ప్రతిపక్ష పార్టీల పార్లమెంటు సభ్యులకు నాయకులకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని మక్తల్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అమరులను గుర్తుంచుకుంటేనే మనుగడ సాధ్యమని అన్నారు. మక్తల్లో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న జి.నీలప్ప ముదిరాజ్ ను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మరోసారి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ వాకిటి మానస హన్మంతు, మాజీ జెడ్పిటిసి జి .లక్ష్మారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.రవికుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కె. ఆంజనేయులు గౌడ్, బి.గణేష్ కుమార్, బోయ రవికుమార్ ,బిజెపి నాయకులు చీరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ ఖాతాదారులకు గుడ్ న్యూస్..

**- మహబూబ్‌నగర్ డీసీసీబీలో యూపీఐ క్యూ ఆర్ కోడ్ సేవలు షురూ!**
**- డీసీసీబీలో యూపీఐ క్యూ ఆర్ కోడ్ సేవలు ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్**



**మహబూబ్‌నగర్ రూరల్, జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా సహ కార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) ప్రధాన కార్యాలయ ప్రాంగ ణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది అనంతరం బ్యాంకు ఖాతాదారులకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను మరింత సులభతరం చేసే ఉద్దేశ్యంతో ప్రారంభించిన యూపీఐ క్యూ ఆర్ కోడ్ సౌకర్యాన బ్యాంకు చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం ప్రారంభించారు.

ఇటీవల డీసీసీబీ బ్యాంకు తన ఖాతాదారులకు యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సేవల ద్వారా ఖాతాదారులు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం మరియు ఇతర యూపీఐ యాప్‌ల సహాయంతో సులభంగా నగదు రహిత లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల ఖాతాదారులకు కూడా ఆధునిక బ్యాంకింగ్ సేవలను చేరవేయాలనే లక్ష్యంతో బ్యాంకు ఈ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ , జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, డిజిటల్ బ్యాంకింగ్ సేవల విస్తరణ ద్వారా ఖాతాదారులకు వేగవంతమైన, సురక్షితమైన మరియు పారదర్శకమైన సేవలు అందుతాయని తెలిపారు. బ్యాంకు అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ చర్యలు ఖాతాదారులకు మరింత ప్రయోజన కరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీఈఓ (ఐ/సీ) కె. రవికాంత్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఎ. జ్యోతి రాణి, డీసీఓ మహబూబ్‌నగర్ డి.కృష్ణ డీజీఎంలు, ఏజీఎంలు పాల్గొన్నారు

## అమరవీరుల త్యాగాలకు నివాళి ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఆర్డీవో జయచంద్రారెడ్డి**



**తూప్రాన్, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తూప్రాన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయాల సముదాయ భవనాన్ని తెలంగాణ సంస్కృతి, గౌరవం, స్వాభిమానం, ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూప్రాన్ డివిజన్ రెవెన్యూ అధికారి (ఆర్డీవో) జయచంద్రారెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ మహనీయుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాధన స్ఫూర్తిని స్మరించుకుంటూ జరుపుకుంటున్న ఈ వేడుకల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**




**మహబూబ్‌నగర్, ప్రతినిధి జూన్ 02 (జనంసాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక,పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టరేట్ కార్యాలయం లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పుష్పాబి వందన చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జె.అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ కుష్బూ గుప్తా, ఎస్.పి.డి జానకి, డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ సింగ్,మేయర్ జి.మమత,డిప్యూట్ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్,జె.ఎల్.బి హరిప్రియ,డి.ఆర్.ఓ నిర్మల,, వివిధ శాఖల అధికారు లు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు



**ప్రజాపాలన,అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖలచే స్టాల్‌ల ఏర్పాటు...**

ముఖ్య అతిథి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎమ్మెల్యేలు జి.మధుసూదన్ రెడ్డి,జె.అనిరుధ్ రెడ్డి,మేయర్ జి.మమత ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ప్రదర్శించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం చే ప్రజా పాలన స్టాల్, వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ,పోలీస్ శాఖ చే సైబర్ సెక్యూరిటీ పై స్టాళ్లను ఏర్పాటు చేశారు.ఇందు లో ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం చే ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

లిఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థి నీలచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వల్లూరు విద్యార్థినులకు మొదటి బహుమతి 25 వేల రూ.లు,జవహర్ బాలభవన్ చిన్నారులకు రెండవ బహుమతి 15 వేల రూ.లు,నాట్యం అకాడమీ విద్యార్థినులకు మూడవ బహుమతి 10 వేల రూ.లు,యోగా ప్రదర్శించిన 5 వేల రూ.లు నగదు బహుమతులను మంత్రి జూపల్లి అందచేశారు. పాలమూరు,గండీడ్ మండల మహిళా సమాఖ్య లకు 5 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ లు నెలకొల్పుటకు 2 కోట్ల 46 లక్షల 17 వేల 525 రూ.లు చెక్కును మంత్రి అందచేశారు.

# తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు కోసం బీజేపీ కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలి**

**- రైతుకు భరోసా లేదు-యువతకు ఉద్యోగం లేదు**

**- రాష్ట్ర సంపదను ఢిల్లీ కుటుంబానికి ధారబోస్తున్న రేవంత్ సర్కార్**

**- బీజేపీ అగ్రవర్ణాల పార్టీ కాదు.. పేదలు, బడుగు బలహీన వర్గాల పార్టీ**



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 2(జనంసాక్షి):** నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఎందరో అమరుల త్యాగాలతో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ హౌస్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. లక్ష్మణ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.భారతీయ జనతా పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన “పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్” జిల్లా స్థాయి శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమం ప్రారంభంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, జిల్లా కార్యదర్శి మరియు శిక్షణ జిల్లా కన్వీనర్ పంజుగుల నాగేందర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జ్ కేవీఎల్ఎన్ రాజు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి, సోలంకి శ్రీనివాసులు, నాయకులు జక్కా రఘునందన్ రెడ్డి తదితరులతో కలిసి జాతీయ పతాకం, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతరం గీతాలాపనతో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం వెనుక ఉన్న అమరుల త్యాగాలను గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణ ప్రజలు స్వయం పాలన కోసం పోరాడారని పేర్కొన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన ప్రజల ఆశయాలను దెబ్బతీసిందని, ఆ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రైతుకు భరోసా లేకుండా పోయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర సంపదను అభివృద్ధికి వినియోగించకుండా ఢిల్లీ పెద్దల మెప్పుకోసం ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తూనే మరోవైపు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని మండిపడ్డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత భారత్ దిశగా వేగంగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, శిక్షణ జిల్లా కో-కన్వీనర్లు దుర్గాప్రసాద్, చంద్రకళ, జి. నరసింహ, శ్రీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 12వ తెలంగాణ రాష్ట్ర అవతారణ జండా ఆవిష్కరి చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్ జూన్ 2 (జనంసాక్షి):** 12 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల శుభ సందర్భంలో ప్రజలందరికీ నా శుభాకాంక్షలు. మనం స్వప్నించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు 12 వ వసంతం ముంగిట నిలిచిన ఉజ్వల సందర్భంలో 60 ఏండ్ల పోరాట చరిత్రనీ, పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్నీ ఘనంగా తలుచుకుందాం. భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందాం.

తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కర్మాగార భూగర్భ గనుల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.



మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాక ఆవిష్కరణ గావించి అమరవీరులకు నివాళులర్పించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై మంత్రి మాట్లాడుతూ తెలంగాణ విషయమై అహింసాయుతంగా, శాంతియుత పంథాలో వివేకం పునాదిగా, వ్యూహాత్మకంగా సాగిన మలిదశ ఉద్యమంలోకి క్రమక్రమంగా అన్ని వర్గాలు చేరాయి. ఈ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మేధావులు, విద్యా వంతులూ, ఉద్యోగ ఉపాధ్యాయులు, కవులు, కళాకారులూ, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళలూ కుల మత భేదాలకు అతీతంగా, సిద్ధాంత రాద్ధాంతాలకు తావివ్వకుండా ఏకోన్ముఖులై కదిలారు. వారందరికీ సవినయంగా నమస్కరిస్తున్నాను. స్వరాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన త్యాగధనులైన అమరులకు హృదయ పూర్వకంగా నివాళులర్పిస్తున్నాను. ప్రభుత్వం ప్రజాపాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్నీ వర్గాలకు స్వేచ్ఛ, సామాజికన్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**మహాలక్ష్మి (ఆర్టిసి):** మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల 19 లక్షల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 149 కోట్ల 27 లక్షల రూపాయల లబ్ధి చేకూరింది.

**గృహజ్యోతి:** 200 యూనిట్లలోపు విద్యుత్ గృహజ్యోతి కార్యక్రమం ద్వారా వినియోగించుకుంటున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 29 వేల 471 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 100 కోట్ల 40 లక్షల సబ్సిడి అందచేసింది.500 రూపాయలకే వంట గ్యాస్: ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 961 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికిగాను ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది.

**ఇందిరమ్మ ఇండ్ల పథకం :** బడుగు బలహీన వర్గాల ప్రజల సొంత ఇంటి కళను సాకారం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో మొదటి విడతలో రూ.454.90 కోట్ల బడ్జెట్తో మొత్తం 9,098 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. మంజూరైన ఇండ్లలో ఇప్పటికే 7,146 ఇండ్ల నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమై. అందులో 3681 గృహాలు ఇప్పటికే స్లాబ్ స్థాయికి మరియు పూర్తి స్థాయి నిర్మాణానికి చేరుకోగా, మిగిలిన ఇండ్లన్నీ వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటివరకు 5,816 మంది లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో రూ. 146.32కోట్లను నేరుగా జమ చేయడం జరిగింది.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -భాగంగా జిల్లాకు మొత్తం 2,182 ఇండ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని కేటాయించడమైనది. ఏప్రిల్ 20 నుండి 26 వరకు నిర్వహించిన మొదటి సంక్షేమ వారంలోనే 1,040 గృహ ప్రవేశాలను విజయవంతంగా పూర్తి చేశాము.

**టిజి - ఐపాస్ :** ఐపాస్ విదానంలో ఇప్పటివరకు 1398 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిజి పరిశ్రమలు 12,916.18 కోట్ల పెట్టుబడితో 27,325 మందికి ఉపాది కల్పించడానికి ఏర్పాటు అవుతున్నాయి. టి.జి ఐపాస్ పద్దతి ద్వారా 1,398 యూనిట్లకు సంబందించి 3,377 అనుమతులకు ధరఖాస్తు చేసుకోగా ఇందులో 2,805 అనుమతులు వివిధ విభాగముల నుండి ఇవ్వడం.**పౌర సరఫరా శాఖ:** యాసంగి 2025 26 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు కల్పించుటకై, వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 3 లక్షల 5 వేల 018 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 64 వేల 493 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 512 కోట్ల 15 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.

**ఉద్యానవన - పట్టు పరిశ్రమ శాఖ:** 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ పంట 522 మంది రైతులు 1,858 ఎకరాలలో సాగు చేపట్టగా 2 కోట్ల 80 లక్షల రూపాయల సబ్సిడీ అందించడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 563 మంది రైతులకు 538 ఎకరాల విస్తీర్ణములో బిందు మరియు తుంపర సేద్య పరికరాలకు 2 కోట్ల 10 లక్షల సబ్సిడీ అందించడం జరిగింది.

**విద్య:** మెదక్ జిల్లాలో 10 వ తరగతి ఫలితాలలో 96.63% ఉత్తీర్ణత సాదించడం జరిగింది. ప్రీ ప్రైమరీ నుండి పదవ తరగతి వరకు ఈ విద్యా సంవత్సరంలో మధ్యాహ్న భోజనంతో పాటు మంచి పౌష్టిక విలువలతో కూడినటువంటి వివిధ రకాల అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్) పాలు మరియు రాగి జావా అందించబడుతుంది.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు మెదక్ జిల్లా కేంద్రంలోని భవిత సెంటర్లో ఎంపిక చేయబడిన 125 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ మరియు సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరంఏర్పాటు చేసి, రు. 9,51,233=00 (తొమ్మిది లక్షల యాభై ఒక్క వేయి రెండు వందల ముప్పై మూడు రూపాయల) విలువైన ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగింది

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ:** చేయూ పథకము ద్వారా వృద్దాప్య పించన్లు 35600, వితంతు 43,338 వికలాంగుల 7,962 గీత కార్మికుల 834 చేనేత కార్మికులు 444 బీడి కార్మికులు 15,652 ఒంటరి మహిళలు 4,096 455 మరియు డయాలిసిస్ 160 మొత్తము పించన్లు 10,8642 మందికి గాను ప్రతి మాసము రూ.24.71 కోట్లు అందించడం జరుగుతుంది. 2026-27 ఆర్థిక సం.లో బ్యాంక్ లింకేజీ 12,000 సంఘాలకు 610.72 కోట్లు లక్ష్యానికి